రాగం : తాళం : గానం :

రచన : ఓలేటి శ్రీనివాసభాను సంగీతం : కె. రామాచారి

# 96. నీవిలా

ప || నీవిలా మరీ మరీ రమ్మంటే

పరుగు పరుగున పొంగి పారదా – అదీ వయసంటే

కోయిలా కుహూ కుహూ అంటుంటే

చిగురు సొగసులు తొంగి చూడవా – అదీ మనసంటే

ఇలా కలగంటూ – ఇదే కథ వింటూ

ఈ సరాగాలే – మనవంటూ || నీవిలా ||

చ || 1 చిన్నబోయింది – నిండు జాబిల్లి

జాలిగా బేలగా – తారలే తూలెగా

మబ్బుతెరలోన – మసక బారింది

వెలవెలా వెన్నెలా – ఎందుకో తెలుసుగా

విలాసాలు – వినోదాలు – ఇవే మన తోడుంటే

ఇదే స్నేహం – ఇదే ప్రాయం – మరో దరిలేకుంటే

మిగిలే కదా – ఇదే సొద ప్రతియెద || నీవిలా ||

చ || 2 ఊహ సాగింది – ఊయలూగింది

ఊసులాడిందిలే – ఓపలేనందిలే

మౌనమేలంది – మాటకలిపింది

తాళలేనందిలే – తాళమేసిందిలే

ఒకే రాగం – ఒకే భావం – మజాలే మనజంటే

మనోహరమై – మరోవరమై కలే నిజమౌతుంటే

మనోహరమై – మనోవరమై – కలే నిజమౌతుంటే

విరజాజి వాన కురిసేగా || నీవిలా ||